శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు మాఘ మాసం - కృష్ణపక్షం సూర్యోదయం - ఉ. 6:43 సూర్యాస్తమయం - సా. 6:16 తిథిజి సప్తమి ఉ. 9:57 వరకు తరువాత అష్టమి సంస్కృత వారం బృహస్పతి వాసరః నక్షత్రం విశాఖ మ. 1:21 వరకు తరువాత అనురాధ యోగం ధ్రువ ఉ. 11:27 వరకు కరణం బవ ఉ. 9:57 వరకు భాలవ రా. 10:59 వరకు వర్జ్యం సా. 5:54 నుండి రా. 7:40 వరకు దుర్ముహూర్తం ఉ. 10:34 నుండి ఉ. 11:20 వరకు మ. 3:11 నుండి మ. 3:57 వరకు రాహుకాలం మ. 1:56 నుండి మ. 3:23 వరకు యమగండం ఉ. 6:43 నుండి ఉ. 8:10 వరకు గుళికాకాలం ఉ. 9:36 నుండి ఉ. 11:03 వరకు బ్రహ్మముహూర్తం తె. 5:07 నుండి తె. 5:55 వరకు అమృత ఘడియలు తె. 4:26 నుండి ఉ. 6:11 వరకు అభిజిత్ ముహూర్తం మ. 12:06 నుండి మ. 12:53 వరకు

e-paper

# ఈ-కబురు

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం



ఆ వీరుడి ప్రాణత్యాగాన్ని తక్కువ చేసి మాట్లాడేందుకు ఎంత ధైర్యం?

సినీ కబుర్లు





గురువారం | 20-2-2025 | హైదరాబాద్ | e-kaburu.com




## పేదలకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

- ఎల్ఆర్ఎస్ పథక అమలులో వేగం పెంచే నిర్ణయం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన సమావేశం
- 25% రాయితీతో ప్లాట్ కొనుగోలుదారులకు వెసులుబాటు
- మార్చి 31 వరకు రాయితీ అవకాశాలు
- లే అవుట్ ప్లాట్ల రెగ్యులరైజేషన్కు సులభతరం
- పేద ప్రజల ప్రయోజనాలకు ప్రాధాన్యత
- నిషేధిత జాబితా భూములపై కఠిన చర్యలు
- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో చెల్లింపుల సౌకర్యం
- ప్రభుత్వ అధికారులకు దిశానిర్దేశాలు

సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ (భూ క్రమబద్ధీకరణ పథకం) అమలులో వేగం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం అమలు ప్రగతిపై బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన సమావేశం జరిగింది.

**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 19 : సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ (భూ క్రమబద్ధీకరణ పథకం) అమలులో వేగం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం అమలు ప్రగతిపై బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుదిల్ల శ్రీధర్ బాబులు పాల్గొన్నారు. ఎల్ఆర్ఎస్ పథకం అమలులో వేగం పెంచే కార్యక్రమంలో భాగంగా 25 శాతం రాయితీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ప్లాట్ కొనుగోలుదారులకు ఈ రాయితీని మార్చి 31 వరకు వెసులుబాటు కల్పించింది. దీంతో పాటు వ్యక్తిగతంగా ప్లాట్లు కొనుగోలు చేసి రిజిస్టర్ చేసుకోని వారికి, లే అవుట్లో పెద్ద సంఖ్యలో విక్రయం కాకుండా ఉన్న ప్లాట్ల రెగ్యులరైజేషన్కు పలు వెసులుబాట్లు కల్పిస్తూ మంత్రులు నిర్ణయం తీసుకున్నారు. ఒక లేఅవుట్లో 10 శాతం ప్లాట్లు రిజిస్టర్ అయి ఉండి మిగిలిపోయిన 90 శాతం ప్లాట్ లకు ఎల్ఆర్ఎస్ పథకంలో రెగ్యులరైజేషన్కు అవకాశం కల్పించారు. వీరు కూడా మార్చి 31 వరకు 25 శాతం రాయితీ పొందే అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ప్లాట్లు కొనుగోలు చేసి (మిగతా 2 వ పేజీలో)



## ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ..

### సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయం

- కేసీఆర్ అధ్యక్షతన పార్టీ కార్యవర్గ సమావేశం
- పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏప్రిల్ 10న ప్రారంభం
- హరీశ్ రావుకు కమిటీ బాధ్యతలు అప్పగించిన కేసీఆర్
- మహిళా కమిటీల ఏర్పాటుకు ప్రణాళికలు
- తెలంగాణ అస్తిత్వ పార్టీగా బీఆర్ఎస్ ప్రకటన
- తెలంగాణ ప్రజల శాశ్వత విజయం కోసం కేసీఆర్ పిలుపు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు
- ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని ఆదేశాలు



ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖ-రరావు ప్రకటించారు. తెలంగాణ భవన్లో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశమైంది.

**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 19 : ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు, సిల్వర్ జూబ్లీ వేడుకలు, పార్టీ సంస్థాగత ఎన్నికలపై చర్చించారు. పార్టీ సిల్వర్జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. ఏడాది పొడవునా ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించాలని శ్రేణులకు సూచించారు. అలాగే, పార్టీ కమిటీలు వేయాలని నిర్ణయించిన కేసీఆర్.. కమిటీలకు ఇన్చార్జ్గా హరీశ్రావుకు బాధ్యతలు అప్పగించారు. త్వరలోనే మహిళా కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఏప్రిల్ పదో తేదీ నుంచి బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని.. ప్రతి జిల్లా కేంద్రంలో పార్టీ సభ్యత్వ నమోదు కొనసాగుతుందన్నారు. (మిగతా 2 వ పేజీలో)



## ఆరెంజ్ బుక్‌లో అన్నీ రాసుకుంటున్నాం..

### అధికారులకు ఈటల రాజేందర్ వార్నింగ్ : చట్టం ప్రకారం నడవాలి

- ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై ఘాటు వ్యాఖ్యలు
- ఆరెంజ్ బుక్ మెయింటెనెన్స్‌తో అధికారులపై హెచ్చరిక
- శ్రీలక్ష్మి సహా అధికారుల గతే పడుతుంది
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రచారంలో ప్రజల మద్దతు
- కేసీఆర్, కాంగ్రెస్ విధ్య వ్యవస్థపై విమర్శ
- బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుంది
- భూ నిర్వాసితుల నష్టపరిహారంపై ప్రభుత్వ నిర్లక్ష్య ఆరోపణ
- పార్లమెంట్ చట్టం ప్రకారం మూడిరెట్లు నష్టపరిహారం
- ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారు

**ఈ-కబురు,వరంగల్**

ఫిబ్రవరి 19 : అధికారులకు బీజేపీ కీలక నేత, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ వార్నింగ్ ఇచ్చారు. బుధవారం ఆయన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు చట్టప్రకారం నడుచుకోవాలని సూచించారు. బాస్‌ల ఆదేశాలు కాదు.. నిబంధనలకు లోబడి పనిచేయాలన్నారు. (మిగతా 2 వ పేజీలో)



2

## తెలంగాణకు రక్షణ కవచం బీఆర్ఎస్సే

- ప్రజా పోరాటంలో బీఆర్ఎస్ వెనక్కి తగ్గదు
- తెలంగాణ భవన్లో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం
- కేసీఆర్ పాలనలో తెలంగాణ ఆదర్శ రాష్ట్రంగా నిలిచింది
- సిల్వర్ జూబ్లీ వేడుకలను ఏడాది పాటు ఘనంగా నిర్వహించాలి



2

## ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా

నేడే ప్రమాణ స్వీకారం..

## మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే..

- కేసీఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్
- కేసీఆర్ అసహనంతో మాట్లాడుతున్నారని పొన్నం ప్రభాకర్ ఆరోపణ
- కేసీఆర్‌కు ప్రజాస్వామ్యం అంటే విలువ లేదని విమర్శ
- బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కేసీఆర్ కోపం
- బీఆర్ఎస్ సమావేశంలో పార్టీ ఓటమిపై కేసీఆర్ ఆవేదన
- కాంగ్రెస్ ప్రభుత్వం 48 గంటల్లో రెండు హామీలు అమలు చేసింది
- పంట బోనస్, రైతు భరోసా పెంపు, ఉద్యోగాల భర్తీలో పురోగతి
- కేసీఆర్‌లో అధికారం కోల్పోవడంతో అసహనం పెరిగింది
- బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీ వెళ్తాం
- రాష్ట్ర ప్రయోజనాల కోసం అన్ని పార్టీలు కలిసి పనిచేయాలి

2



## ఐదు రాష్ట్రాలకు విపత్తు సాయం..

- కేంద్రం 5 రాష్ట్రాలకు విపత్తు సహాయం: రూ. 1,554.99 కోట్లు
- ఆంధ్రప్రదేశ్కు అత్యధిక సహాయం: రూ. 608.08 కోట్లు
- తెలంగాణకు రూ. 231.75 కోట్లు, ఒడిశాకు రూ. 255.24 కోట్లు
- నాగాలాండ్‌కు రూ. 170.99 కోట్లు, త్రిపురకు రూ. 288.93 కోట్లు
- వరదలు, ప్రకృతి విపత్తుల నష్టాలను తట్టుకోవడానికి సహాయం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రతిస్పందన
- ప్రధానమంత్రి మోదీ దార్శనికతను ప్రశంసలు
- విపత్తు నిర్వహణను బలోపేతం చేసే ప్రయత్నాలు
- జీవితాలు, జీవనోపాధి రక్షణకు ప్రాధాన్యత
- కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాకు ధన్యవాదాలు

2



# సీజనల్ పొలిటీషియన్ కేసీఆర్ పగటి కలలు కంటున్నారు

- 14 నెలల నుంచి అజ్ఞాతంలో ఉన్న కేసీఆర్‌కు అభివృద్ధి కనబడదు
- కేసీఆర్ ఒక సీజనల్ పొలిటీషియన్: పొంగులేటి విమర్శ
- శాసనసభలో కీలక తీర్మానాలకు కేసీఆర్ హాజరుకాలేదు
- కేసీఆర్ పాలనలో రాష్ట్రం తిరోగమన దిశలో ఉందని ఆరోపణ
- పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్‌కు స్పష్ట తీర్పు ఇచ్చారు
- కేసీఆర్ భవిష్యత్తు గురించి ఆలోచించాలని పొంగులేటి సూచన



**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 19 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. తమ పార్టీ నేతలు, కార్యకర్తలతో తెలంగాణ భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత ఉందని త్వరలో ఉప ఎన్నికలు రాబోతున్నాయని, ఆ ఉప ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం వెనక్కిపోతుందని, ఆ పార్టీ పాలనపై ప్రజలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారని అన్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు కావస్తుండటంతో.. సంవత్సరం పాటు సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ చేయాలని నిర్ణయించారు. అయితే కాంగ్రెస్ పార్టీ పై మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వస్తామని కేసీఆర్ పగటికలలు కంటున్నారని ఆయన విమర్శించారు. అలాగే 14 నెలల నుంచి అజ్ఞాతంలో ఉన్న కేసీఆర్‌కు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి ఎలా కనబడుతుందని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ప్రశ్నించారు.

కేసీఆర్ ఒక సీజనల్ పొలిటీషియన్ అని ఎన్నికలప్పుడు మాత్రమే ఆయనకు ప్రజలు గుర్తుకొస్తారని 14 నెలల నుంచి ఫాంహౌస్ దాటని ఆయన స్థానిక ఎన్నికలు వస్తున్నాయని ప్రజల్లోకి వచ్చే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి పొంగులేటి విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. శాసనసభలో కీలకమైన తీర్మానాలు, కులగణన, ఎస్సీవర్గీకరణ, భూభారతి బిల్లు, తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానానికి కూడా కేసీఆర్ హాజరుకాలేదని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సైతం గైర్హాజరయ్యారయ్యాని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఆయన పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని ఏవిధంగా తిరోగమనదిశలోకి తీసుకెళ్లారు, పదేళ్లలో ఆయన చేసిన నిర్వాకాలను తప్పులను ఒక్కొక్కటిగా సరిచేసుకుంటూ 14నెలల్లో తాము సాధించిన అభివృద్ధిని సవివరంగా కేసీఆర్ గారి ముందుంచుతామని అన్నారు.

కాంగ్రెస్ భవిష్యత్ గురించి కాకుండా ముందుగా కేసీఆర్ తన భవిష్యత్తు, తన పార్టీ భవిష్యత్తు గురించి ఆలోచిస్తే బాగుంటుందని ఈ సందర్భంగా సూచించారు. అలాగే కేసీఆర్ భవిష్యత్తుపై గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. పార్లమెంటు తీర్పే భవిష్యత్తులో ఉంటుంది. నువ్వు వద్దు, నీ పాలన వద్దు మహాప్రభో అని తెలంగాణ ప్రజలు వదిలించుకున్నా ఇంకా వదిలేది లేదన్నట్లుగా కేసీఆర్ వ్యవహారం ఉందని మంత్రి తన ప్రకటనలో చెప్పుకొచ్చారు.

# పేదలకు తెలంగాణ సర్కార్..

(మొదటి పేజీ తరువాయి)

సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ కలిగిన వారికి కూడా 31 లోగా ఎల్ఆర్ఎస్ చేసుకుంటే 25 శాతం రాయితీ కల్పిస్తూ మంత్రులు నిర్ణయం తీసుకున్నారు. పేద ప్రజలు, గత నాలుగు సంవత్సరాల నుంచి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం గురించి ఎదురు చూస్తున్నారు. పేదల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రులు విజ్ఞప్తి చేశారు. ఈ పథకాన్ని రోజువారీగా సమీక్షించి నిర్ణయించారు. ఎల్ఆర్ఎస్ అమలులో భాగంగా పలు వెసలుబాట్లు కల్పిస్తున్న నేపథ్యంలో నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలని, వీటి విషయంలో కఠినంగా వ్యవహరించాలని మంత్రులు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సామాన్య ప్రజలు ఇబ్బంది పడకుండా ఎల్ఆర్ఎస్ పథకాన్ని సులభతరం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఎల్ఆర్ఎస్ కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ కోసం సంబంధించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్దనే చెల్లింపులు చేసి ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, పురపాలక పట్టణ అభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్, రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్ రంజన్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు రక్షణ కవచం బీఆర్ఎస్సే

- సిల్వర్ జూబ్లీ వేడుకల కమిటీలను వారంలో ప్రకటిస్తాం
- ఏప్రిల్ 27న బహిరంగ సభ, ప్రతినిధుల సమావేశం
- పార్టీ సభ్యత్వ సమోదు కార్యక్రమం, నేతల శిక్షణ తరగతులు
- గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీల ఏర్పాటు
- రేవంత్ రెడ్డి, 42% రిజర్వేషన్ల విషయంలో కేటీఆర్ విమర్శ



**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 19 : తెలంగాణకు రక్షణ కవచం బీఆర్ఎస్సేనని.. ప్రజా పోరాటంలో బీఆర్ఎస్ వెనక్కి తగ్గదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఆ పార్టీ విస్తృత స్థాయి సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రయోజనాల సాధనకు బీఆర్ఎస్ ఒక్కటే మార్గమన్నారు. "తెలంగాణ అస్థిత్వం, పరిరక్షణే మాకు ముఖ్యం. ప్రజల అస్తిత్వం కోసం పనిచేయాలని సమావేశం నిర్ణయించింది. కేసీఆర్ పాలనలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచింది. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సంక్షోభంలో కూరుకుపోయింది" అని కేటీఆర్ పేర్కొన్నారు.

విస్తృత స్థాయి సమావేశంలో 30 మంది వారి అభిప్రాయాలు చెప్పారు. తెలంగాణ ప్రజల పండుగగా బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించాలని కేసీఆర్ సూచించారు. ఏడాది పాటు సిల్వర్ జూబ్లీ వేడుకలు జరపాలని కేసీఆర్ నిర్ణయించారు. సిల్వర్ జూబ్లీ వేడుకలకు వారం రోజుల్లో కమిటీలు ప్రకటిస్తాం. అందరిని భాగస్వామ్యం చేస్తూ సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహిస్తాం. ఏప్రిల్ రెండో వారంలో ప్రతినిధుల సమావేశం ఉంటుంది. ఏప్రిల్ 27న బహిరంగ సభ నిర్వహిస్తాం. పార్టీ సభ్యత్వ సమోదు కార్య క్రమం. పార్టీ నేతలకు శిక్షణ తరగతులు చేపడతాం. త్వరలోనే గ్రామ స్థాయి, మండల స్థాయి, జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలతో పాటు అధ్యక్షలను ఎంపిక చేస్తాం. 2026 ఏప్రిల్ వరకు సిల్వర్ జూబ్లీ వేడుకలతో పాటు, ప్రజా పోరాటాలు చేస్తాం. రేవంత్ రెడ్డిని వాళ్ల కేబినెట్ మంత్రులే పట్టించుకోవడం లేదు. 42 శాతం రిజర్వేషన్లు ఎలా ఇస్తారో రేవంత్ చెప్పాలి" అని కేటీఆర్ నిలదీశారు.

# ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా

## నేడే ప్రమాణ స్వీకారం..



**ఈ-కబురు, ఢిల్లీ**

ఫిబ్రవరి 19 : ఢిల్లీ సీఎం ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. ఫిబ్రవరి8వ తేదీన ఫలితాలు వెల్లడైనప్పటినుంచి ఢిల్లీ సీఎంగా బీజేపీ ఎవరిని ఎంపిక చేస్తుందనే ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. కొద్దిసేపటిక్రితం సమావేశమైన బీజేపీ శాసనసభ పక్షం సీఎం అభ్యర్థిని ఎన్నుకుంది. షాలీమార్ బాగ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తాను బీజేపీ ఎమ్మెల్యేలు సీఎంగా ఎన్నుకున్నారు. నేడు రామ్‌లీలా మైదానంలో జరిగే కార్యక్రమంలో ఆమె ఢిల్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరవుతారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్, బీజేపీ జాతీయ కార్యదర్శి ఓపీ దన్కర్‌ను బీజేపీ అధిష్టానం నియమించింది. ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యేలతో సమావేశమైన ఈ ఇద్దరు పరిశీలకులు శాసనసభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదే సమయంలో అధిష్టానం నిర్ణయాన్ని సభ్యుల ముందుంచారు. చివరిగా ఏకగ్రీవంగా రేఖా గుప్తా పేరును ఢిల్లీ సీఎంగా ఎన్నుకున్నారు

# ఐదు రాష్ట్రాలకు విపత్తు సాయం..

## ధన్యవాదాలు తెలిపిన కేంద్ర మంత్రి బండి




**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 19 : దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో భారీ వర్షాలు, భూకంపాలు, వరదలు ఇతర ప్రకృతి విపత్తుల వల్ల తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్న ఐదు రాష్ట్రాలకు కేంద్రం బుధవారం విపత్తు సాయం నిధులు విడుదల చేసింది. మొత్తం ఐదు రాష్ట్రాలకు కలిపి విపత్తు, వరద సాయం రూ. 1,554.99 కోట్లను కేంద్ర రిలీజ్ చేసింది. ఇందులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, నాగాలాండ్, ఒడిస్సా, త్రిపుర రాష్ట్రాలకు వరద సాయం పొందనున్నాయి. ఈ రోజు విడుదలైన మొత్తంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెద్ద ఎత్తున నిధులను కేంద్ర విడుదల చేసింది. ఏపీకి రూ. 608.08 కోట్లు కేటాయించగా, తెలంగాణకు రూ. 231.75 కోట్లు, నాగాలాండ్‌కు రూ. 170.99 కోట్లు, ఒరిస్సాకు రూ. 255.24 కోట్లు, త్రిపురకు రూ. 288.93 కోట్ల నిధులను కేంద్రం రిలీజ్ చేసింది. కాగా కేంద్రం విడుదల చేసిన ఈ విపత్తు సాయం నిధులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన తన ట్విట్టర్‌లో ఇలా రాసుకొచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనికతకు అద్దంపడుతూ భారతదేశం ప్రకృతి విపత్తులను తట్టుకునేలా అడుగులు వేస్తున్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు యావత్ భారత ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం రూ. 1554.99 కోట్ల అదనపు సాయం చేయడం వల్ల విపత్తు నిర్వహణ మరింత బలోపేతం కానుంది. విపత్తు ప్రమాదాలను తగ్గించడం, విపత్తులకు సంసిద్ధంగా ఉండటం, మరణాలను నివారించడం తో పాటు జీవితాలను, జీవనోపాధిని రక్షించడానికి జరుగుతున్న ప్రయత్నాలకు మరింత బలం చేకూరుతుంది." అని కేంద్ర మంత్రి బండి సంజయ్ రాసుకొచ్చారు.

# ఆరెంజ్ బుక్‌లో అన్నీ రాసుకుంటున్నాం..

(మొదటి పేజీ తరువాయి)



లేదంటే శ్రీలక్ష్మి సహా కొందరు అధికారులకు పట్టిన గతే పడుతుందని వార్నింగ్ ఇచ్చారు. మేము కూడా ఆరెంజ్ బుక్ మెయిన్‌టైన్ చేస్తున్నాం.. ఆ బుక్‌లో అందరి పేర్లు రాసుకుంటున్నాం.. సమయం వచ్చినప్పుడు లెక్కలతో సహా బయటపెడతాం అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరు అని అన్నారు. కళ్లు మూసుకొని పిల్లి పాలు తాగినట్లుగా అధికారులు పనిచేస్తే ఎట్టిపరిస్థితుల్లో ఊరుకోము అని సీరియస్ అయ్యారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రచారానికి వెళ్తే ప్రజలు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని తెలిపారు. విద్య వ్యవస్థలను కేసీఆర్ భ్రష్టు పట్టించారని.. అదే విధంగా కాంగ్రెస్ కూడా ముందుకు సాగుతున్నదని విమర్శించారు. బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుందని అన్నారు. పార్లమెంట్ చట్టం ప్రకారం భూ నిర్వాసితులకు మూడింతలు అధికంగా నష్టపరిహారం ఇవ్వాలని పేర్కొన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు తప్పకుండా బుద్ధి చెబుతారని అన్నారు.

# ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ..

(మొదటి పేజీ తరువాయి)




అనుబంధ సంఘాల పటిష్టత కోసం సీనియర్ నేతలతో సబ్ కమిటీలు వేయనున్నట్లు తెలిపారు. అదే నెల 10న పార్టీ ప్రతినిధుల సభ ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ తెలంగాణ సమాజం సామాజిక చారిత్రక అవసరాల దృష్ట్యా తెలంగాణ చరిత్ర ప్రసవించిన బిడ్డ బీఆర్ఎస్ అన్నారు. తెలంగాణ రాజకీయ అస్తిత్వ పార్టీగా, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తన చారిత్రక బాధ్యతను నిర్వహించిన తెలంగాణ ప్రజల పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. తెలంగాణ సమాజంలోని అన్ని వర్గాలను చైతన్య పరుస్తూ, తెలంగాణ అస్తిత్వ పటిష్టతకు కృషి చేస్తూ, గతం గాయాల నుంచి కోలుకున్న తెలంగాణను తిరిగి అవే కష్టాల పాలు కాకుండా, గత దోపిడీ వలస వాదుల బారిన పడకుండా, తెలంగాణ ప్రజలకు శాశ్వత విజయం అందించే దిశగా సమస్త పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా పటిష్ట నిర్మాణం చేసి అటు పార్టీ విజయాన్ని.. ఇటు తెలంగాణ ప్రజల శాశ్వత విజయం కోసం సమాంతరంగా పని చేయాలని సమావేశంలో పాల్గొన్న నాయకులకు అధినేత దిశానిర్దేశం చేశారు. పార్టీ ఆవిర్భవించి 25వ సంవత్సరంలోకి అడుగిడుతున్న నేపథ్యంలో సిల్వర్ జూబ్లీ వేడుకలను ఏడాది కాలం పాటు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థి, మహిళా సహా పార్టీ అనుబంధ విభాగాలను మరింత పటిష్ట పరచాలన్నారు. అందుకోసం సీనియర్ పార్టీ నేతలతో కూడిన సబ్ కమిటీ లను ఏర్పాటు చేసి కార్యాచరణ ప్రారంభించాలన్నారు. తెలంగాణ అస్థిత్వ పార్టీ బీఆర్ఎస్ అని కేసీఆర్ అన్నారు. గత గాయాల నుంచి కోలుకున్న రాష్ట్రాన్ని మళ్లీ అదే స్థితికి కాంగ్రెస్ నేతలు తీసుకువెళుతున్నారని.. మరోసారి దోపిడీ, వలసవాదుల బారినపడకుండా తెలంగాణను కాపాడాలన్నారు. తెలంగాణ ప్రజలకు శాశ్వత విజయమే బీఆర్ఎస్ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతుందన్న కేసీఆర్.. సీఎంపై ప్రజల్లో ఇంతలా వ్యతిరేకత ఇంత తొందరగా వస్తుందనుకోలేదన్నారు. తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆదాయం పడిపోతుందని.. మనం ఏటా ఆదాయం పెంచుకుంటూ వెళ్లామన్నారు. అదే అధికారులు ఉన్నారు కానీ.. ఈ ప్రభుత్వానికి పని చేయించుకోవడం రావడం లేదన్నారు.

# మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే..



**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 19 : బీఆర్ఎస్ శ్రేణులు వాస్తవాలు మాట్లాడుతుంటే.. అవి జీర్ణించుకోలేని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అసహనంతో మాట్లాడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు.

కేసీఆర్ అధ్యక్షతన బుధవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఆ సమావేశంలో పార్టీ పని అయిపోయిందంటూ వ్యతిరేక ప్రచారం చేసిన బీఆర్ఎస్ నేతలపైన కేసీఆర్ మండిపడ్డారు.

'ఎంపీ ఎన్నికల్లో పార్టీ ఓటమి చెందగానే పార్టీ పని అయిపోందని మన పార్టీ నేతలే ప్రచారం చేశారు. అందుకే 10 మంది ఎమ్మెల్యేలు నైరాశ్యంతో పార్టీ మారారు. ఇలాంటి ప్రచారం చేయడం సరైంది కాదు. ఇది ఖండించదగ్గ విషయం' అని సీరియస్ టోన్‌తో అన్నారాయన. అయితే.. ఇప్పటికీ మించి పోయింది ఏమీ లేదని.. లోకల్ బాడీ ఎన్నికల్లో పార్టీ కోసం అంతా కష్టపడాలని సూచించారు. కేసీఆర్ చేసిన ఆ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. 'కేసీఆర్‌కు ప్రజాస్వామ్యం అంటే విలువ లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో రెండు హామీలను అమలు చేసాం. పంట బోనస్ , రైతు భరోసా పెంపు , 55 వేల ఉద్యోగాలు, డీఎస్సీ పోస్టింగులు ఇలా చెప్పుకుంటే పోతే అనేకం చేశాం. ఇంకా చేస్తాం. కేసీఆర్ వ్యాఖ్యల్లో అసహనం తప్ప మరొకటి కనబడటం లేదు. అధికారం దరిదాపుల్లో కనబడక పోవడంతోనే కేసీఆర్‌లో అసహనం ఎక్కువై ఇలా మాట్లాడుతున్నారు. తెలంగాణ ప్రజలు పదేళ్లు అధికారం ఇస్తారు... ఇది పక్కా.

ఆర్థిక విధ్వంసం తర్వాత కూడా పాత పథకాలను ఒక్కటి కూడా రద్దు చేయకుండా ,మేము ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం. కేంద్రం ఇంకా సహకరిస్తే.. మరింత అభివృద్ధి చేస్తాం. కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు కేసీఆర్ కలిసి రావాలి. తమిళనాడు తరహాలో రాష్ట్ర ప్రయోజనాల కోసం అన్ని రాజకీయ పక్షాలు ప్రభుత్వంతో కలిసి పనిచేయాలి. బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీ వెళ్తాం. ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ కలసి రావాల్సిందేనని డిమాండ్ చేశారు పొన్నం ప్రభాకర్.



## మమతా బెనర్జీపై ఉత్తర ప్రదేశ్ సీఎం
# యోగి ఆదిత్యానాథ్ ఆగ్రహం

**ఈ-కబురు,లక్నో**

ఫిబ్రవరి 19 : మహా కుంభమేళాపై వ్యాఖ్యలతో రాజకీయ విమర్శలు ఎదుర్కొంటున్న టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీపై ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కోట్ల మంది మనోభావాల్ని దెబ్బతీసేలా ఆమె మాట్లాడారాంటూ బుధవారం అసెంబ్లీ వేదికగా మండిపడ్డారాయన.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మహా కుంభమేళాను మృత్యు కుంభమేళాగా అభివర్ణించిన విషయం తెలిసిందే. కుంభమేళా నిర్వహణలో యూపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని తీవ్ర విమర్శలే గుప్పించారామె. అయితే ఆమె వ్యాఖ్యలపై అసెంబ్లీలోసీఎం యోగి ఇవాళ స్పందించారు. మహా కుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటిదాకా 56 కోట్ల మంది సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించారు. నిరాధారమైన ఆరోపణలతో ఆమె వాళ్లందరి విశ్వాసాలతో ఆటాడుకున్నారు అని సీఎం యోగి మండిపడ్డారు. జనవరి చివర్లో ప్రయాగ్‌రాజ్ కుంభమేళా ఘాట్‌ల వద్ద తొక్కిసలాట జరిగి 30 మంది మరణించారు. కుంభమేళా తొక్కిసలాట మృతులకు, వివిధ రాష్ట్రాల నుంచి కుంభమేళాకు వచ్చి మృత్యువాత చెందిన వాళ్లకు అసెంబ్లీ వేదికగా సంతాపం ప్రకటించారాయన. ఈ క్రమంలో.. దీదీ వ్యాఖ్యలపై ఆయన ఘాటుగా స్పందించారు.కుంభమేళా మృతులకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అన్నివిధాల అండగా ఉంటుంది. కానీ, ఇలాంటి సున్నితమైన అంశాన్ని కూడా రాజకీయం చేయడం ఏంటి?. ఈ కుంభమేళాలో దేశం.. ప్రపంచమే పాల్గొంటోంది. అలాంటప్పుడు ఇలాంటి తప్పుడు ప్రచారాలను పట్టించుకోవాల్సిన పనేముంది? అని అన్నారాయన. ఇదిలా ఉంటే.. యోగి మాత్రమే కాదు పలువురు బీజేపీ నేతలు కూడా మమత వ్యాఖ్యలపై మండిపడ్డారు. బీహార్ బీజేపీ చీఫ్ దిలీప్ జైశ్వాల్ మాట్లాడుతూ.. మత విశ్వాసాలు లేనివాళ్లే అలాంటి సిగ్గుమాలిన ప్రకటనలు చేస్తారంటూ మండిపడ్డారు. మరోవైపు హిందూ సంఘాలు కూడా దీదీపై విరుచుకుపడుతున్నాయి.



## రాజకీయ కారణాలతోనే
# బైడెన్ వారిని వదిలేశారు

### ఇంటర్వ్యూలో ట్రంప్,మస్క్

**ఈ-కబురు,వాషింగ్టన్:**

ఫిబ్రవరి 19 : వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లు అంతరిక్షంలో చిక్కుకుపోవడంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్,ఆయన సన్నిహితుడు ఇలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయ కారణాల వల్లే సునీతా విలియమ్స్, విల్మోర్‌లను బైడెన్ అంతరిక్షంలో వదిలేశారని చెప్పారు. మంగళవారం(ఫిబ్రవరి 18)ట్రంప్, మస్క్ సంయుక్తంగా ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.అధ్యక్షుడి ఆదేశాల మేరకు వ్యోమగాములిద్దరిని నాలుగు వారాల్లో భూమికి తీసుకువస్తామని మస్క్ తెలిపారు. గతంలో చాలా మంది వ్యోమగాములను సురక్షితంగా భూమికి తీసుకువచ్చిన చరిత్ర తన 'స్పేస్ ఎక్స్' కంపెనీకి ఉందన్నారు. ఇంతలో ట్రంప్ జోక్యం చేసుకుని వారిని త్వరగా తీసుకు రావాలని మస్క్‌ను కోరారు. గతంలో బైడెన్ వ్యోమగాములను తీసుకువచ్చేందుకు 'స్పేస్ ఎక్స్'కు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వలేదని ట్రంప్ చెప్పారు. గతేడాది జూన్‌లో అంతర్జాతీయ అంతరిక్షకేంద్రానికి (ఐఎస్ఎస్) 10 రోజుల కోసం వెళ్లిన సునీత,విల్మోర్‌లు బోయింగ్ వ్యోమనౌకలో సమస్యల వల్ల ఇప్పటికీ భూమికి తిరిగి రాలేదు. వీరిని మార్చి మొదటి వారంలో మస్క్‌కు చెందిన స్పేస్ క్స్ క్రూ డ్రాగన్ భూమికి తీసుకురానున్నట్లు తెలుస్తోంది.

# ఏపీ అదనపు నీటి వినియోగంపై జోక్యం చేసుకోండి

### కేంద్రానికి మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి రిక్వెస్ట్



**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 19 : తెలంగాణ, ఏపీ రాష్ట్రాల నీటి వివాదాలు పరిష్కరించాలని, కీలకమైన ప్రాజెక్టులకు నిధులు సమకూర్చాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ను కోరారు. 2వ అఖిల భారత రాష్ట్ర జల మంత్రుల సమావేశం సందర్భంగా జరిగిన మీటింగ్‌లో ఉత్తమ్ కుమార్ రెడ్డి జల్ శక్తి మంత్రి పాటిల్, ఆ శాఖ కార్యదర్శి దేబాశిష్ ముఖర్జీతో చర్చలు జరిపారు. శ్రీశైలం ఆనకట్ట బ్యాక్ వాటర్, నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కుడి కాలువ నుండి ఏపీ అక్రమంగా అదనపు నీటిని తీసుకుంటున్న విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లారు. నాగార్జున సాగర్‌లోని ఆయకట్టు ప్రాంతాలలో, ముఖ్యంగా నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో రబీ పంటను రక్షించడానికి కేంద్ర జోక్యం చేసుకోవాలని కోరారు. దీనికి ప్రతిస్పందనగా కేంద్ర మంత్రి పాటిల్ భారత ప్రభుత్వం న్యాయమైన నీటి పంపిణీని నిర్ధారించడానికి మరియు అనధికార ఉపసంహరణలను నిరోధించడానికి తక్షణ చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

### సాగర్, కృష్ణాలపై 35 టెలిమెట్రీలు..

పారదర్శకతను పెంచడానికి, భవిష్యత్తులో వివాదాలను నివారించడానికి, శ్రీశైలం, నాగార్జున సాగర్ ఆనకట్టల వద్ద మొత్తం 35 పాయింట్ల వద్ద టెలిమెట్రీ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని ఉత్తమ్‌కుమార్ రెడ్డి వాదించారు. ఈ వ్యవస్థలు నీటి వినియోగంపై రియల్-టైమ్ డేటాను అందిస్తాయని, కేటాయించిన కోటాకు కట్టుబడి ఉండేలా చూస్తాయని తెలిపారు. దీనికి సైతం కేంద్ర మంత్రి అంగీకరించారు. వేగవంతమైన అనుమతులు, పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, సీతారామ సాగర్ ప్రాజెక్ట్, సమ్మక్క సాగర్ ప్రాజెక్ట్ వంటి కీలక నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. పాలమూరు-రంగారెడ్డికి జాతీయ ప్రాజెక్టు హెూదా కల్పించాలని, పూర్తి కేంద్ర నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ నీటిపారుదల ప్రాజెక్టులకు 50 సంవత్సరాలు తిరిగి చెల్లించే వ్యవధితో సున్నా శాతం వడ్డీకి నిధులను అందించే అవకాశాన్ని కేంద్రం అన్వేషిస్తున్నదని కార్యదర్శి ముఖర్జీ హామీ ఇచ్చారు. సీతారామ సాగర్ ప్రాజెక్టుకు అవసరమైన అన్ని అనుమతులను ఒక నెలలోపు మంజూరు చేయడానికి కూడా కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.

### నెలాఖరు నాటికి మేడిగడ్డపై నివేదిక

మూసీ నది శుభ్రపరచడం, పునరుజ్జీవనం, గోదావరి-మూసీ లింక్ అభివృద్ధి కోసం ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర సహాయాన్ని అభ్యర్థించగా.. తెలంగాణ ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ కూలిపోవడంపై ఏడాదిగా కొనసాగుతున్న జాతీయ ఆనకట్ట భద్రతా అథారిటీ సుదీర్ఘ విచారణపై మంత్రి ఉత్తమ్ ఆందోళన వ్యక్తం చేశారు. నివేదికను త్వరగా సమర్పించాలని, పరిష్కార మార్గాలు చూపాలన్నారు. ఎన్‌డీఎస్ఏ నివేదికలను ఈ నెలాఖరు నాటికి అందుబాటులోకి తెస్తామని కేంద్ర మంత్రి పాటిల్ హామీ ఇచ్చారు. నాగార్జున సాగర్, శ్రీశైలం ఆనకట్టల మరమ్మతుకు, నీటిపారుదల ప్రాజెక్టులలో సిల్టేషన్, సెడిమెంటేషన్ నిర్వహణకు డ్యామ్ రిహాబిలిటేషన్ అండ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్ నిధులను తెలంగాణ ఉపయోగించుకోవాలని కేంద్రం సూచించింది. అలాగే.. తెలంగాణ నీటిపారుదల సమస్యలను పరిష్కరించడంలో కేంద్రం జోక్యం చేసుకుంటుందని, కీలకమైన నీటిపారుదల ప్రాజెక్టులకు అనుమతులను వేగవంతం చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

# మల్కం చెరువు తరహాలో తటాకాల సుందరీకరణ

- జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి
- హెచ్ఎండిఏ అధికారులతో కలిసి చెరువుల పరిశీలన




**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**

ఫిబ్రవరి 19 : శేరిలింగంపల్లి జోన్ పరిధిలో తటకాలను పూర్తిస్థాయిలో సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి తెలిపారు. మల్కం చెరువు తరహాలో గంగారం చెరువు, పటేల్ కుంట చెరువులను అభివృద్ధిపరిచి ఆహ్లాదానికి నెలవుగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి బుధవారం పటేల్ కుంట ,గంగారం చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఎండిఏ నిధులతో చెరువుల అభివృద్ధి, సుందరీకరణ చర్యలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. చెరువుల విస్తీర్ణం గుర్తించి చుట్టూ పటిష్టమైన బండ్ ఏర్పాటు ,లాన్, వాకింగ్ ట్రాక్, అందమైన విద్యుత్ లైట్లు, చిన్నారులకు ఆటపరికరాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి సమర్థమైన ప్రణాళికలను రూపొందించాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి అధికారులకు సూచించారు. చెరువుల సుందరీకరణ, అభివృద్ధికి సంబంధించిన పనులకు ఎటువంటి ఆటంకం లేకుండా ముందస్తుగా న్యాయపరమైన అంశాలన్నింటిని పరిష్కరించి ముందుకు సాగాలని ఆదేశించారు. మాల్స్, హోల్స్‌లకు ప్రత్యామ్నాయాలుగా పచ్చదనంతో ఆహ్లాదం అందించేలా చెరువుల సుందరీకరణ చేస్తామన్నారు .ప్రతి చెరువును పిక్నిక్ స్పాట్లుగా మలచి శేరిలింగంపల్లి జోన్ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేసేలా చర్యలు చేపడతామని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి స్పష్టం చేశారు. వీటి పర్యవేక్షణపై ఏర్పాటు చేసిన అధికారులు విలువైన స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా విజిలెన్స్ పెట్టాలని, చెరువుల పరిసరాలలో నిర్మాణ, ఇతర వ్యర్థాలు వేయకుండా పకడ్బందీగా పర్యవేక్షించాలని ఆదేశించారు .ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ సీఈ రవీందర్, చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ మోహన్ రెడ్డి ,వైద్యాధికారి డాక్టర్ రవి, డిఈ దుర్గాప్రసాద్ ,ఇరిగేషన్ డీఈ నళిని, హెచ్ఎండిఏ అధికారులు పాల్గొన్నారు.

### దుర్గం చెరువును పరిశీలించిన జోనల్ కమిషనర్...

శేర్లింగంపల్లి జోన్ పరిధిలోని దుర్గం చెరువును హెచ్ఎండిఏ, ఇరిగేషన్ అధికారులతో కలిసి జాయింట్ తనిఖీని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మురుగునీరు చేరకుండా చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ చర్యలపై అధికారులతో జోనల్ కమిషనర్ సమీక్షించారు. ప్రత్యేక పైప్ లైన్ ద్వారా మురుగునీటి డైవర్షన్ చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువు పరిసరాలలో నివసించే ప్రజల నివాసాల నుంచి వచ్చే మురుగునీరు చెరువులోకి చేరకుండా, స్వతహాగా పైప్ లైన్లతో డ్రైనేజీలకు అనుసంధానించుకునేలా అవగాహన కల్పించాలని జోనల్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ సీఈ రవీందర్ డిప్యూటీ శివకుమార్ రెడ్డి, ఇరిగేషన్ డిప్యూటీ ఈఈ నళిని ,ఏఈ పావని , డీసి ముకుంద రెడ్డి ,ఎలక్ట్రికల్ ఈఈ మల్లికార్జున్, వైద్యాధికారి చంద్రశేఖర్ ,ఎంటమాలజీ సహా ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## ఉక్రెయిన్‌తో చర్చలకు
# సిద్ధమన్న పుతిన్

### శాంతి చర్చల వేళ ట్విస్ట్..

**ఈ-కబురు,మాస్కో:**

ఫిబ్రవరి 19 : ఉక్రెయిన్ సంక్షోభం మూడో ఏడాదిలోకి అడుగుపెట్టబోతున్న వేళ.. కీలక పరిణామం చోటు చేసుకుంది. శాంతి చర్చల్లో రష్యా ఓ అడుగు ముందుకు వేసింది. ఉక్రెయిన్‌తో చర్చలకు సిద్ధమని ప్రకటించింది.


ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీతో అవసమైతే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చర్చలు జరపడానికి సిద్ధంగా ఉన్నారు అని రష్యా అధ్యక్ష భవనం క్రెమ్లిన్ వర్గాలు వెల్లడించాయి. సౌదీ అరేబియా వేదికగా అమెరికా దౌత్య వేత్తలతో రష్యా అధికారులు చర్చలు మొదలుపెట్టారు. ఈ నేపథ్యంలో.. మాస్కో నుంచి ఈ ప్రకటన వెలువడడం విశేషం.ఉక్రెయిన్ సంక్షోభం ముగిసేలా ఓ ఒప్పందం కోసం ఈ సమావేశం జరుపుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అయితే ఆ చర్చల అజెండాపై ఇప్పుడే ఎలాంటి ప్రకటన చేయబోమని క్రెమ్లిన్ వర్గాలు స్పష్టం చేశాయి. ఇక.. అమెరికాతో చర్చలు ఇరాన్‌తో సంబంధాలను దెబ్బ తీయొచ్చన్న వాదనను క్రెమ్లిన్ తోసిపుచ్చింది. అయితే తమ ప్రతినిధులు లేకుండానే శాంతి చర్చలు జరుపుతుండడంపై ఉక్రెయిన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.

తాము లేకుండా జరిపే ఎలాంటి చర్చలకు, ఒప్పందాలకు తాము గుర్తింపు ఇవ్వబోమని అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పష్టం చేశారు. మరోవైపు నాటో దేశాలు కూడా రియాద్ వేదికగా జరుగుతున్న ఈ సమావేశాన్ని నిశితంగా పరిశీలిస్తున్నాయి.

ఒకానొక దశలో.. ఇది మాస్కో-వాషింగ్టన్ మధ్య సంబంధాలు బలపర్చుకునే సమావేశాలుగానే నాటో మిత్రపక్షాలు భావిస్తున్నాయి.

# సిద్దిఖ్ నగర్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

### ఛత్రపతి శివాజీ ఆశయ సాధనకు యువత కృషి చేయాలి : కసిరెడ్డి భాస్కర్ రెడ్డి



**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**

ఫిబ్రవరి 19 : శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గచ్చిబౌలి సిద్దిఖ్ నగర్ లో ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. సిద్ధిఖ్ నగర్ లోని జైమాతాదీ వ్యవస్థాపకుడు రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మరాఠా యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, జనంకోసం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఛత్రపతి మహరాజ్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీజేపీ దళితమోర్చా కొండాపూర్ డివిజన్ అధ్యక్షుడు చందుతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషిచేసిన, పోరాడిన యోధుడు శివాజీ మహారాజ్ అని అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాల సాధన కోసం నేటి యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా పట్టణ ప్రాంత యువత శివాజీ అడుగుజాడల్లో నడవాలని, హిందూ ధర్మ పరిరక్షణ కోసం నడుంబిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిఖ్ నగర్ యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక యువకులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

NAVA
NAVA LIMITED

# రూ.360 కోట్లతో నవ షేర్ల బైబ్యాక్

## నవ లిమిటెడ్ ఈక్విటీ షేర్ల బైబ్యాక్

హైదరాబాద్: ఫెర్రో అల్లాయ్స్, విద్యుత్తు, వాణిజ్య వ్యవసాయ విభాగాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న నవ లిమిటెడ్ ఈక్విటీ షేర్ల బైబ్యాక్ ప్రకటించింది. షేర్ల తిరిగి కొనుగోలుకు రూ.360 కోట్లు వెచ్చించాలని బుధవారం జరిగిన డైరెక్టర్ల బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. రూ.1 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుకు రూ.500 చెల్లించాలని ప్రతిపాదించారు. మొత్తం 71 లక్షల షేర్లు తిరిగి కొనుగోలు చేస్తారు. ఈ షేర్లు కంపెనీ జారీ మూలధనంలో 2.48 శాతానికి సమానం. 'టెండర్ ఆఫర్' పద్ధతిలో బైబ్యాక్ చేపడతారు. కంపెనీ ప్రమోటర్లు, ప్రమోటర్ల గ్రూపు సభ్యులు షేర్ల బైబ్యాక్‌లో పాల్గొనరాదని నిర్ణయించారు. ఈ ప్రక్రియ చేపట్టేందుకు బైబ్యాక్ కమిటీ మేనేజర్‌గా ఆనంద్ రాఠీ అడ్వైజర్స్ లిమిటెడ్‌ను ఎంపిక చేశారు. ప్రస్తుతం నవ లిమిటెడ్ జారీ మూలధనం రూ.29.02 కోట్లు (రూ.1 ముఖ విలువ గల 29,02,01,276 కోట్ల షేర్లు) కాగా, ఇందులో ప్రమోటర్లకు 48.89% వాటా ఉంది. ఎన్ఎస్ఈలో సంస్థ షేరు రూ.44.90 పెరిగి, రూ.423.25 వద్ద స్థిరపడింది.

# హైదరాబాద్‌లో రూ.89 వేలు దాటిన బంగారం..



పెళ్లిళ్లు, శుభకార్యాలు అనగానే ముందుగా గుర్తొచ్చేది బంగారమే. అంతగా మన సంస్కృతి, సంప్రదాయాలతో ముడిపడిపోయింది ఈ లోహం. అంతేకాదు.. పెట్టుబడికి పెట్టాలనుకునే వారికి పసిడి మంచి సాధనం. పసిడితో పాటు వెండికీ మంచి గిరాకీనే ఉంది. అందుకే వీటి ధరలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. మరి తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖ నగరాల్లో వాటి ధరలు ఎలా ఉన్నాయో చూడండి..

### బంగారం గురించి..

బంగారం స్వచ్ఛతను క్యారట్లల్లో కొలుస్తారు. క్యారట్ల వాల్యూ పెరిగే కొద్దీ బంగారం స్వచ్ఛత, ధర పెరుగుతాయి. మేలిమి బంగారాన్ని 24 క్యారట్లుగా చెబుతారు. అంటే ఇది 99.9 స్వచ్ఛమైన బంగారమన్నమాట. ఇది కాయిన్స్, బార్స్, బిస్కెట్ల రూపంలో మాత్రమే దొరుకుతుంది. నగల తయారీకి 22 క్యారట్ల స్వచ్ఛతతో కూడిన బంగారాన్ని వినియోగిస్తారు. ఇందులో ఇతర లోహాలు కలుపుతారు.

# పాలసీ జారీ చేశాకే ప్రీమియం వసూలు

జీవిత, ఆరోగ్య బీమా పాలసీలు జారీ చేశాకే పాలసీదారుల ఖాతా నుంచి బీమా ప్రీమియాన్ని వసూలు (డెబిట్) చేయాలని భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఐఆర్‌డీఏఐ) బీమా సంస్థలను ఆదేశించింది. ప్రీమియం చెల్లించేందుకు పాలసీదారులు తమ బ్యాంకు ఖాతాల్లో నిర్ణీత మొత్తాన్ని నిలిపివేసుకునే (బీమా-అస్బా) సౌకర్యాన్ని అందించాలని సూచించింది. ఫలితంగా పాలసీ జారీ చేశాక మాత్రమే, ప్రీమియం మొత్తం మన ఖాతాలో నుంచి వెళ్తుందన్నమాట.



యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)లో ఓటీఎం (వన్ టైం మాండేట్)ను ఉపయోగించి, బీమా-అస్బా (బీమా అప్లికేషన్ సపోర్టెడ్ బై బ్లాక్డ్ అమౌంట్) వెసులుబాటుతో వినియోగదారుల ఖాతాలో డబ్బును ప్రీమియం మొత్తం మేరకు నిలిపివేసేందుకు వీలవుతుంది. బీమా ప్రతిపాదనను అంగీకరిస్తున్నట్లు బీమా సంస్థ పాలసీదారుడికి తెలిపాకే, ఆ ప్రీమియం ఖాతాలో నుంచి బదిలీ అవుతుంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) నిర్దేశించిన పరిమితి మేరకు, బీమా సంస్థలు ఈ వెసులుబాటును వినియోగించుకోవచ్చని నియంత్రణ సంస్థ వెల్లడించింది.

జీవిత, ఆరోగ్య బీమా పాలసీల కోసం బీమా సంస్థలు తప్పనిసరిగా బీమా-అస్బా సౌకర్యాన్ని అందించాలని పేర్కొంది. వచ్చే నెల 1 నుంచి ఈ వెసులుబాటును ప్రారంభించాలని సూచించింది. బీమా సంస్థలు పలు బ్యాంకులతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకోవాలని తెలిపింది. ప్రస్తుతానికి ఈ సౌకర్యం వ్యక్తిగత పాలసీదారులకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. స్టాక్ మార్కెట్లో ఐపీఓలకు దరఖాస్తు చేసే రిటైల్ మదుపరులకు అస్బా సౌకర్యం సుపరిచితమే.



# మనదేశ దిగుమతిపైనా సుంకాలు

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఔషధాల దిగుమతిపైనా సుంకాలు విధిస్తామని హెచ్చరించారు. ఇప్పటికే స్టీలు, అల్యూమినియంపై 25% సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్, ఇప్పుడు మందులపైనా 25% వరకు పన్నులు వేస్తామని, దీనిపై ఏప్రిల్ 2న తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. దేశీయ ఫార్మా వర్గాలకు ఇది ఆందోళన కలిగించే అంశమే. మనదేశం నుంచి అమెరికాకు మందులు (ప్రధానంగా జనరిక్ ఔషధాలు) అధికంగా ఎగుమతి అవుతుండటమే ఇందుకు కారణం. మందుల దిగుమతులపై సుంకం విధిస్తే అమెరికాకే నష్టమని.. అక్కడ మందుల ధరలు పెరిగి ప్రజలు గగ్గోలు పెడతారు కాబట్టి, వీటి జోలికి రాకపోవచ్చని మన పరిశ్రమ భావించింది. అందుకు భిన్నంగా ట్రంప్ హెచ్చరించడంతో, మన ఫార్మా వర్గాలు ఖంగుతిన్నాయి. ట్రంప్ ప్రకటన వాస్తవరూపం దాల్చితే, మనదేశానికి ఎంత మేరకు నష్టం జరుగుతుంది, దీనికి ప్రత్యామ్నాయాలు ఏమిటి? అనే కసరత్తులో అటు ప్రభుత్వం, ఇటు ఔషధ పరిశ్రమ వర్గాలు మునిగిపోయాయి.

### అతిపెద్ద ఔషధ విపణి

దాదాపు 600 బిలియన్ డాలర్ల (సుమారు రూ.52 లక్షల కోట్ల) విలువైన అమెరికా ఔషధ విపణిలో, పేటెంట్ రక్షణ గల బ్రాండెడ్ ఔషధాల వాటా 86%. జనరిక్ మందుల వాటా 14 శాతమే. చౌకగా లభించే జనరిక్ మందుల విభాగంలో భారత ఫార్మా కంపెనీలు క్రియాశీలకంగా ఉన్నాయి. తక్కువ ఖర్చులో నాణ్యమైన జనరిక్ మందులు అందించడం మన ఫార్మా కంపెనీల ప్రత్యేకత. యూఎస్ఎఫ్‌డీఏ (అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ) వద్ద ఎన్నో మందులకు డీఎంఎఫ్, ఏఎన్‌డీఏ అనుమతులను మన కంపెనీలు అధికంగా సంపాదిస్తున్నాయి. యూఎస్ఎఫ్‌డీఏ అనుమతి ఉన్న ఫార్మా యూనిట్లు, అమెరికా వెలుపల అత్యధికంగా మనదేశంలోనే ఉన్నాయి. మనదేశంలో యూఎస్ఎఫ్‌డీఏ అనుమతి గల 650 యూనిట్ల నుంచి జనరిక్ మందులను స్థానిక ఫార్మా కంపెనీలు అమెరికాకు ఎగుమతి చేస్తున్నాయి. ఇంతగా విస్తరించిన ఔషధ పరిశ్రమ ఏ దేశంలోనూ లేదు. అందువల్ల తక్కువ ఖర్చులో లభించే జనరిక్ మందుల కోసం అమెరికా, మనదేశంపై ఆధారపడక తప్పదని ఫార్మాగ్జిల్ (ఫార్మాస్యూటికల్స్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్) మాజీ డైరెక్టర్ జనరల్ ఆర్.ఉదయ భాస్కర్ వివరించారు. మందులను అమెరికాలో ఉత్పత్తి చేసేందుకు అయ్యే ఖర్చులో 30% తక్కువకే మనదేశంలో ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రస్తుతానికి మనదేశం నుంచి మందులు కొనుగోలు చేయడం యూఎస్‌కు తప్పదని పేర్కొన్నారు.

### మూడో వంతు అమెరికాకే

**మనదేశం నుంచి ఏటా మందుల ఎగుమతులు 30 బిలియన్ డాలర్ల (రూ.2.61 లక్షల కోట్ల)ను మించనున్నాయి. ఇందులో మూడో వంతు అమెరికాకే చేరుతున్నాయి. దేశీయ ఫార్మా కంపెనీలకు ఎగుమతుల పరంగా అమెరికా అతిపెద్ద మార్కెట్. జనరిక్ ఔషధాలు, ఇంజెక్టబుల్స్, ఏపీఐలను మనదేశం అధికంగా ఎగుమతి చేస్తోంది. సుంకాల విషయమై ఇరుదేశాల మధ్య సంప్రదింపులు జరుగుతాయని..ఔషధ రంగంపై పెద్దగా ప్రభావం ఉండదనే నమ్మకాన్ని కొన్ని వర్గాలు వ్యక్తం చేస్తుండగా, ఇబ్బంది తప్పకపోవచ్చని మరికొందరు విశ్లేషిస్తున్నారు.**

# ఎల్ఐసీ స్మార్ట్ పెన్షన్ ప్లాన్..

## సింగిల్ పేమెంట్‌తో జీవితాంతం ఆదాయం!

ఆర్థిక స్వేచ్ఛపై ప్రజల్లో అవగాహన పెరుగుతోంది. భవిష్యత్ కోసం ఇప్పటి నుంచే ప్రణాళికలు వేసుకోవడం పెరిగింది. ముఖ్యంగా పదవీ విరమణ చేసిన తర్వాత క్రమం తప్పకుండా ఆదాయం వచ్చేలా ముందస్తుగా ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇలాంటి వారి కోసమే ప్రభుత్వరంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ.. 'స్మార్ట్ పెన్షన్ ప్లాన్' పేరిట కొత్త యాన్యుటీ ప్లాన్‌ను తీసుకొచ్చింది. సింగిల్ ప్రీమియంతో జీవితాంతం పెన్షన్ పొందొచ్చన్నమాట. సింగిల్ లైఫ్‌తో పాటు జాయింట్ లైఫ్ యాన్యుటీ సదుపాయాలను ఈ ప్లాన్ అందిస్తోంది.

ఎల్ఐసీ కొత్త పెన్షన్ ప్లాన్... నాన్ పార్టిసిపేటింగ్, నాన్ లింక్డ్, ఇండివిడ్యువల్/ గ్రూప్, సేవింగ్స్, తక్షణ యాన్యుటీ ప్లాన్ (ప్లాన్ 879). వార్షికంగా, ఆరు నెలలు, మూడు నెలలు, నెలవారీ యాన్యుటీ చెల్లింపులు పొందొచ్చు. కొన్ని షరతులకు లోబడి పాక్షికంగా లేదా పూర్తిగా విత్‌డ్రా చేసుకునే సదుపాయం ఉంది. రుణ సదుపాయం కూడా ఉంది. నేషనల్ పెన్షన్ సిస్టమ్ సబ్‌స్క్రైబర్లు తక్షణ యాన్యుటీ పొందే వెసులుబాటును ఈ ప్లాన్ కల్పిస్తోంది.

### పెన్షన్ ప్లాన్ పూర్తి వివరాలు

18 నుంచి 100 ఏళ్లలోపు (యాన్యుటీ ఎంపికను బట్టి) ఎవరైనా ఈ స్మార్ట్ పెన్షన్ ప్లాన్‌ను కొనుగోలు చేయొచ్చు.

ఈ ప్లాన్‌కు మార్కెట్‌తో సంబంధం లేదు. మార్కెట్ ఒడుదొడుకులతో సంబంధం లేకుండా మన సొమ్ముకు గ్యారెంటీ ఉంటుంది.

ఇందులో సింగిల్ లైఫ్‌తో పాటు జాయింట్ లైఫ్ కవర్ కూడా ఉంది. అంటే జీవిత భాగస్వామికి కూడా ఆర్థిక భద్రత అందించొచ్చు.

నెలవారీ వెయ్యి రూపాయలు, మూడు నెలలకు రూ.3వేలు, ఏడాదికి రూ.12వేలు చొప్పున కనీసం యాన్యుటీ పొందొచ్చు.

నెలవారీ, మూడు నెలలు, ఆరు నెలలు, ఏడాదికోసారి చొప్పున పాలసీదారుడు యాన్యుటీ చెల్లింపుల ఆప్షన్ ఎంచుకోవచ్చు.

కనీసం రూ.1 లక్ష వెచ్చించాల్సి ఉంటుంది. గరిష్ఠ కొనుగోలుపై పరిమితి లేదు (ఆమోదానికి లోబడి)

ఈ పాలసీకి ఫ్రీ-లుక్ పీరియడ్ లేదా మూడు నెలలు దాటిన తర్వాత రుణ సదుపాయం కూడా పొందొచ్చు. ఆదాయపు పన్ను మినహాయింపు కూడా ఉంది.

### యాన్యుటీ ఆప్షన్లు..

మీ జీవితం మొత్తం పెన్షన్ పొందే అవకాశం

5/10/15/20 సంవత్సరాల పాటు ఎంపిక చేసిన కాలానికి గ్యారంటీ పెన్షన్

ఏటా 3% లేదా 6% పెరుగుతూ ఉండే పెన్షన్

జీవితాంతం పెన్షన్.. పైగా కట్టిన మొత్తం తిరిగి అందించే సదుపాయం

జాయింట్ లైఫ్ పెన్షన్‌తో భార్యాభర్తలు జీవితాంతం పెన్షన్ పొందే అవకాశం

నూరు శాతం పెన్షన్.. కొనుగోలు చేసిన మొత్తం పూర్తి రిఫండ్

50% లేదా 100% పెన్షన్ భాగస్వామికి వచ్చేలా

75/80 ఏళ్ల వయస్సు వచ్చాక మొత్తం పెట్టుబడి తిరిగి వచ్చే పెన్షన్.



# ఆద్యంతం ఒడుదొడుకులే...

**రూ.3.47 లక్షల కోట్లు పెరిగిన మదుపర్ల సంపద**

**ఎఫ్ఐఐ విక్రయాలు: రూ.1,881.30 కోట్లు**

ఒడుదొడుకుల ట్రేడింగ్‌లో సూచీలు బుధవారం స్వల్ప నష్టాలతో ముగిశాయి. ప్రధాన ఐటీ కంపెనీల షేర్లకు విక్రయాల ఒత్తిడి ఏర్పడగా, టీసీఎస్, ఇన్ఫోసిస్ 2 శాతానికి పైగా పడ్డాయి. బ్రెంట్ ముడి చమురు ధర 0.65% లాభపడి 76.33 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లలో సియోల్, షాంఘై సూచీలు సానుకూలంగా, టోక్యో, హాంకాంగ్ సూచీలు ప్రతికూలంగా ముగిశాయి. ఐరోపా మార్కెట్లు ప్రతికూలంగానే కదలాడాయి.

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బుధవారం ఫారెక్స్ మార్కెట్లు పని చేయలేదు.

సూచీలు స్వల్పంగా నష్టపోయినా, బీఎస్ఈలోని నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ మాత్రం రూ.3.47 లక్షల కోట్లు పెరిగి, రూ.401.78 లక్షల కోట్ల (4.62 లక్షల కోట్ల డాలర్ల)కు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 75,787.27 పాయింట్ల (క్రితం ముగింపు 75,967.30 పాయింట్లు) వద్ద ప్రతికూలంగా ప్రారంభమైంది. ఒక దశలో 75,581.38 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని నమోదు చేసింది. ఆ తర్వాత లాభాల్లోకి వచ్చిన సూచీ 76,338.58 పాయింట్ల వద్ద గరిష్ఠానికి చేరింది. చివరకు 28.21 పాయింట్ల నష్టంతో 75,939.18 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ 50 సైతం 12.40 పాయింట్లు నష్టపోయి 22,932.90 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడేలో ఈ సూచీ 23,049.95-22,814.85 పాయింట్ల మధ్య కదలాడింది.

సెన్సెక్స్ 30 షేర్లలో 18 నష్టపోయాయి. టీసీఎస్ 2.28%, ఇన్ఫోసిస్ 2.20%, హెచ్‌యూఎల్ 1.98%, సన్ ఫార్మా 1.38%, భారతీ ఎయిర్‌టెల్ 1.35%, పవర్‌గ్రిడ్ 1.35%, ఎం అండ్ ఎం 1.12%, టెక్ మహీంద్రా 1.08% చొప్పున తగ్గాయి. జొమాటో 4.86%, ఎల్ అండ్ టీ 1.77%, యాక్సిస్ బ్యాంక్ 1.77%, ఐసీఐసీఐ బ్యాంక్ 1.5%, ఇండస్‌ఇండ్ బ్యాంక్ 1.15%, కోటక్ బ్యాంక్ 1.09%, ఎన్‌టీపీసీ 1.06%, టాటా స్టీల్ 1% మేర లాభపడ్డాయి. రంగాల వారీ సూచీలకొస్తే బీఎస్ఈ ఫోకస్డ్ ఐటీ, టెక్, ఐటీ సూచీలు డీలా పడ్డాయి. పారిశ్రామిక, భారీ యంత్ర పరికరాలు, లోహ, సేవలు, కమొడిటీస్ రంగాలు రాణించాయి.



# 'కింగ్‌డమ్'లో బోర్సే.. జోర్‌సే

'మిస్టర్ బచ్చన్' సినిమాతో పరిశ్రమని ప్రముఖంగా ఆకర్షించిన కథానాయిక భాగ్యశ్రీ బోర్సే. ఆమె ప్రస్తుతం విజయ్ దేవరకొండ సరసన 'కింగ్‌డమ్'లో నటిస్తోంది. రామ్, దుల్కర్ సల్మాన్ సరసన సినిమాలు చేస్తోంది. మరోవైపు తమిళం నుంచీ వెల్లువెత్తుతున్న అవకాశాలతో బిజీగా గడుపుతోంది. ఆమె సూర్య సినిమాలో కథానాయికగా ఖరారైందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి చెప్పిన కథకి సూర్య పచ్చజెండా ఊపారని, అందులోనే భాగ్యశ్రీ కథానాయికగా నటిస్తుందని తెలుస్తోంది.



# రష్మిక మరోసారి?

**కుదిరితే అదిరినట్టే!**

టాలీవుడ్‌లో కలయికల కబుర్లు చాలానే వినిపిస్తుంటాయి. ఫలానా స్టార్, ఫలానా దర్శకుడితో జట్టు కడుతున్నాడనో... గతేడాది హిట్ కొట్టిన కాంబినేషన్‌లో మరో సినిమా సెట్ అయ్యిందనో చెప్పుకుంటూనే ఉంటారు. సినిమా ఆఫీసుల్లో అలా చర్చలు ముగుస్తాయో లేదో, ఆ వెంటనే ఆ కబుర్లు బయటికొస్తాయి. అంతే వేగంగా ఆ హీరోల సరసన ఆడిపాడే నాయికలు వీళ్లే అంటూ మరికొన్ని సంగతులు ప్రచారంలోకి వస్తుంటాయి. అలా కొన్ని క్రేజీ కాంబినేషన్లు... వాటిలో నటించే అవకాశం అందుకున్నారంటూ కథానాయికల కబుర్లు చిత్రసీమలో బలంగా వినిపిస్తున్నాయి. కుదిరిందంటే మాత్రం కలయిక అదిరిపోయినట్టే అనేది సినీ ప్రేమికుల మాట.

**కథల కంటే... కలయికల్నే బలంగా నమ్మే చిత్ర పరిశ్రమ ఇది. మార్కెట్ కోణంలోనూ... సక్సెస్ పరంగానూ ఆకర్షణీయంగా ఉందనుకున్న కలయిక ఓ తాటిపైకొచ్చాక సిద్ధమయ్యే కథలు చాలానే! అందుకే ముందు తెలుగు చిత్ర పరిశ్రమలో కాంబినేషన్ల సంగతులే ప్రచారంలోకి వస్తుంటాయి. అందులో హీరో - దర్శకులు మాత్రమే కాదు... హీరోయిన్లు కూడా భాగమే!**

అగ్ర దర్శకుడు సుకుమార్ వరుసగా తెరకెక్కించిన 'పుష్ప' సినిమాలతో రష్మికని శ్రీవల్లిగా మార్చేశారు. ఆ పాత్రలో ఆమె ఒదిగిపోయిన తీరు, నటన ప్రేక్షకుల్ని ఎంతగానో మెప్పించింది. రష్మిక మరోసారి సుకుమార్ సినిమాలో నటిస్తున్నారనేది తాజా సంగతి. సుకుమార్ తన తదుపరి చిత్రాన్ని రామ్‌చరణ్ కథానాయకుడిగా తెరకెక్కించనున్న సంగతి తెలిసిందే. అందులోనే కథానాయికగా రష్మిక పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న 'ఫౌజీ' సినిమాలో అలియాభట్ ఓ పాత్రని పోషిస్తున్నారనే మాట కూడా వినిపిస్తోంది. ఇప్పటికే ఈ సినిమాలో ఇమాన్వి కథానాయికగా నటిస్తోంది. మరో నాయికగా అలియా భట్ నటిస్తారా? లేక ఓ కీలక పాత్రలోనా అనేది తేలాల్సి ఉంది.



# ఆ వీరుడి ప్రాణత్యాగాన్ని తక్కువ చేసి మాట్లాడేందుకు ఎంత ధైర్యం?

## నటిని తిట్టిపోస్తున్న నెటిజన్లు

ముంబయి: విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో నటించిన చారిత్రక చిత్రం 'ఛావా'. బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకున్న ఈ చిత్రాన్ని ఉద్దేశించి పరోక్షంగా పోస్ట్ పెట్టారు బాలీవుడ్ నటి స్వరా భాస్కర్. ఆమె తీరును తప్పుపడుతూ పలువురు నెటిజన్లు తీవ్ర విమర్శలు కురిపిస్తున్నారు.

శివాజీ సావంత్ రచించిన 'ఛావా' అనే నవలను ఆధారంగా చేసుకుని ఈ చిత్రాన్ని రూపొందించారు. మరాఠా సామ్రాజ్యాన్ని చేజిక్కించుకోవాలనే దురుద్దేశంతో శంభాజీ మహరాజ్‌ను మొగల్ చక్రవర్తి ఔరంగజేబు చిత్రహింసలకు గురి చేసి చంపాడని ఇందులో చూపించారు. శంభాజీ మహరాజ్‌ను తీవ్రంగా గాయపరిచి, గోళ్లు కత్తిరించి, కళ్లలో ఇనుప చువ్వలు దించి.. ఇలా చిత్రహింసలకు గురిచేశారన్న విషయాన్ని స్వరా భాస్కర్ కల్పితమన్నట్లు వ్యాఖ్యానించారు.

స్వరాభాస్కర్ అభిప్రాయంపై పలువురు నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చరిత్రను మార్చే హక్కు లేదని ఆమెకు తెలియజేస్తున్నారు. "మీరు చేసిన పోస్ట్ గురించి మీరే మరోసారి ఆలోచించండి. నేను ఢిల్లీ యూనివర్సిటీలో చరిత్రను అభ్యసించా. ఔరంగజేబు చేతిలో శంభాజీ మహరాజ్ చిత్రహింసలు అనుభవించి మృతి చెందారనడంలో ఎలాంటి కల్పితం లేదు. దయచేసి మన చరిత్రతో ఆటలు ఆడకండి" అని ఒక నెటిజన్ సూచించాడు. "శంభాజీ మహరాజ్ ప్రాణత్యాగాన్ని తక్కువ చేసి మాట్లాడేందుకు మీకెంత ధైర్యం? ఛత్రపతి శివాజీ జయంతి రోజున మీరు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దారుణం. కోట్లమంది భారతీయుల సెంటిమెంట్‌ను మీరు అవమానిస్తున్నారు" అని మరో నెటిజన్ పేర్కొన్నాడు.

ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీ జీవితాన్ని ఆధారంగా చేసుకుని ఈ సినిమా రూపొందించారు. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకుడు. రష్మిక కథానాయిక. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకువచ్చిన 'ఛావా' ఊహించని విజయాన్ని సొంతం చేసుకుంది. విక్కీ కౌశల్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఇప్పటివరకూ రూ.150 కోట్లకు పైగా వసూలు చేసిందని చిత్రబృందం ప్రకటించింది.

# కొత్త వెబ్‌సిరీస్‌లపై రూమర్స్

## స్పందించిన 'ది ఫ్యామిలీమ్యాన్' దర్శకులు

**'ది ఫ్యామిలీమ్యాన్' వెబ్‌సిరీస్‌తో విశేష క్రేజ్ సొంతం చేసుకున్న దర్శక ద్వయం రాజ్, డీకే . తమ కొత్త వెబ్‌సిరీస్‌ల విషయంలో వచ్చిన రూమర్స్‌పై వారు పరోక్షంగా స్పందించారు. సెట్స్‌లో దిగిన పలు ఫొటోలు పంచుకుంటూ తమ ప్రాజెక్టులు ఆగిపోలేదని స్పష్టం చేశారు. తమ పని తాము గొప్పగా చేసుకుంటూ వెళ్తున్నామని పేర్కొన్నారు.**

రాజ్, డీకే, మరో దర్శకుడు అనిల్ బార్వే కలిసి పనిచేస్తున్న వెబ్‌సిరీస్ 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్'. ఆ సిరీస్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ దాదాపు రూ.3 కోట్లు దొంగిలించారని, దీంతో సిరీస్‌ని స్ట్రీమింగ్ చేయనున్న ఓటీటీ సంస్థ 'నెట్‌ఫ్లిక్స్' విచారణకు ఆదేశించిందని బాలీవుడ్ మీడియాలో వార్తలొచ్చాయి. ఆర్థిక సమస్యలే కాకుండా స్క్రిప్టు పరంగానూ ఈ సిరీస్ ఆలస్యమవుతూ వస్తోంది. రాజ్, డీకేలతోపాటు మరికొందరు కథలో ఇన్వాల్వ్ కావడంతో క్రియేటివ్ డిఫరెన్సెస్ వచ్చినట్టు రూమర్స్ వచ్చాయి. ఇదిలా ఉంటే, ఓటీటీ సంస్థ 'అమెజాన్ ప్రైమ్ వీడియో' ఈ దర్శక ద్వయంతో ప్రకటించిన 'గుల్కందా టేల్స్' సిరీస్ ఆగిపోనుందనే ప్రచారం జరిగింది. వీటిపై రాజ్, డీకే రియాక్ట్ అయ్యారు. తమ తదుపరి ప్రాజెక్టులు 'రక్ బ్రహ్మాండ్' (నెట్‌ఫ్లిక్స్), 'గుల్కాందా టేల్స్' (అమెజాన్ ప్రైమ్ వీడియో', 'ది ఫ్యామిలీమ్యాన్ సీజన్ 3' (అమెజాన్ ప్రైమ్ వీడియో) తప్పక వస్తాయని తెలిపారు. 'రక్త్ బ్రహ్మాండ్'లో ఆదిత్యరాయ్ కపూర్, సమంత, వామికా గబ్బీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మనోజ్ బాజ్‌పాయ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న 'ది ఫ్యామిలీమ్యాన్ 3' షూటింగ్ ఇటీవల పూర్తయింది. థ్రెట్ అనాలిసిస్ అండ్ సర్వైలెన్స్ సెల్లో ఇంటెలిజెన్స్ ఆఫీసర్‌గా పనిచేసే శ్రీకాంత్ తివారీ టీమ్ తొలి సీజన్‌లో ఉగ్రవాదుల కుట్రను భగ్నం చేయగా, సీజన్ 2లో తమిళ టైగర్స్ నుంచి ఎదురైన దాడిని తిప్పికొట్టింది. ఇప్పుడు మూడో సీజన్‌లో కొవిడ్-19, ఈశాన్య రాష్ట్రాలపై చైనా అటాక్స్ తదితర అంశాలను ప్రస్తావించనున్నారు.



# ఖుషీ కపూర్ సినిమా పరాజయం..

## స్పందించిన రచయిత

**ఖుషీ కపూర్ , జునైద్ ఖాన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'లవ్ యాపా' . కోలీవుడ్‌లో విజయాన్ని అందుకున్న 'లవ్ టుడే' చిత్రానికి రీమేక్‌గా ఈ సినిమా రూపొందిన విషయం తెలిసిందే. 'లవ్ యాపా' పరాజయంపై తాజాగా చిత్ర రచయిత స్నేహా దేశాయ్ స్పందించారు. ఇది రొటీన్ లవ్ స్టోరీ కాదని.. డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లో ఎక్కువమంది దీనిని చూసే వీలుందని ఆశాభావం వ్యక్తం చేశారు.**

"ప్రేక్షకులపై ఒక సినిమా ఎలాంటి ప్రభావాన్ని చూపించిందనేది బాక్సాఫీస్ నంబర్లపై ఎప్పుడూ ఆధారపడి ఉండదు. 'లవ్ యాపా' విభిన్నమైన, ఫ్రెష్ లవ్ స్టోరీ. జెన్ జి ప్రేక్షకుల కోసం దీనిని రూపొందించారు. ఇందులోని కంటెంట్, కామెడీకి వారు బాగా కనెక్ట్ అవుతారు. బాలీవుడ్‌లో తెరకెక్కే రొటీన్ రొమాంటిక్ - కామెడీ చిత్రాల మాదిరిగా కాకుండా సరికొత్త సబ్జెట్ మూవీగా దీనిని సిద్ధం చేశాం. ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రేక్షకులు సినిమా వీక్షించే కోణంలో ఎన్నో మార్పులు వచ్చాయి. లార్జర్ దెన్ లైఫ్ చిత్రాలను మాత్రమే వారు థియేటర్లలో చూసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. మిగిలిన చిత్రాలను ఓటీటీల్లో చూడాలనుకుంటున్నారు. ఆ కారణం వల్లనే మా సినిమాకు బాక్సాఫీస్ వద్ద సరైన కలెక్షన్స్ వచ్చి ఉండకపోవచ్చు. ఓటీటీలో ఇది తప్పకుండా విశేష ఆదరణ సొంతం చేసుకుంటుందని నమ్ముతున్నా. ఏది ఏమైనా బిగ్‌స్క్రీన్‌పై ఈ చిత్రాన్ని చూసిన వారు తమకు ఈ చిత్రం బాగా నచ్చిందని.. కంటెంట్ చాలా కొత్తగా ఉందని ప్రశంసలు కురిపించారు" అని ఆమె తెలిపారు.

ప్రదీప్ రంగనాథన్ స్వీయ దర్శకత్వంలో తమిళంలో సూపర్‌హిట్ అందుకున్న చిత్రం 'లవ్ టుడే' (%ూశీజవ్ శీఝఎ%). నేటితరం యువతీ యువకుల ప్రేమ కథతో దీనిని రూపొందించారు. ఇదే చిత్రానికి రీమేక్‌గా 'లవ్ యాపా' సిద్ధమైంది. అద్వైత్ చందన్ దర్శకత్వం వహించారు. ప్రదీప్ రంగనాథన్ నిర్మాతగా వ్యవహరించారు. ఫిబ్రవరి 7న ఇది థియేటర్లలో విడుదలైంది.



# సమరానికి సన్నాహం





## భారత్, పాకిస్థాన్ పోరు మీదే అందరి దృష్టి

### చిరకాల ప్రత్యర్థుల పోరు కోసం ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు అమితాసక్తితో ఎదురు చూపులు

ఐసీసీ టోర్నీలు అనగానే అందరి దృష్టి నిలిచేది భారత్, పాకిస్థాన్ పోరు మీదే. ఛాంపియన్స్ ట్రోఫీలోనూ ఈ ఆదివారం జరగబోయే చిరకాల ప్రత్యర్థుల పోరు కోసం ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు అమితాసక్తితో ఎదురు చూస్తున్నారు. అయితే అంతకంటే ముందు రోహిత్ సేన.. తన తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను ఢీకొనబోతోంది. పాక్‌తో ప్రతిష్ఠాత్మక పోరు ముంగిట దీన్ని సన్నాహక మ్యాచ్‌లా ఉపయోగించుకోవాలనుకుంటోంది టీమ్ఇండియా. ప్రతిభావంతులతో నిండిన బంగ్లాను తేలిగ్గా తీసుకోకుండా, సామర్థ్యానికి తగ్గట్లు ఆడితే టోర్నీలో భారత జట్టు శుభారంభం చేయడం తేలికే.

**ఛాంపియన్స్ ట్రోఫీ మీద కన్నేసిన టీమ్ఇండియా.. టోర్నీలో తొలి మ్యాచ్‌కు సిద్ధమైంది. టోర్నీకి ఆతిథ్యమిస్తున్నది పాకిస్థానే అయినా, తన మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడుతున్న రోహిత్‌సేన.. గురువారం బంగ్లాదేశ్‌ను ఢీకొనబోతోంది. బలాబలాలు, గత రికార్డుల ప్రకారం చూస్తే మ్యాచ్‌లో భారత జట్టే స్పష్టమైన ఫేవరెట్. అయితే భారత్‌తో పోలిస్తే బలహీనమే అయినా.. పోరాటపటిమ కలిగిన బంగ్లాతో జాగ్రత్తగా ఉండాల్సిందే.**

టాప్ గేర్ అందుకుంటుందా?: ఛాంపియన్స్ ట్రోఫీ భారత జట్టు తొలి మ్యాచ్‌లోనే టాప్ గేర్ అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. లీగ్ దశలో ఆడేది మూడు మ్యాచ్‌లే, పైగా తర్వాతి మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను ఢీకొనాల్సి ఉన్న నేపథ్యంలో రోహిత్ సేన గురువారం జూలు విదల్చాల్సిందే. పేలవ ఫామ్ నుంచి బయటపడి ఇంగ్లాండ్‌తో సిరీస్‌లో రాణించిన కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి ఈ మ్యాచ్‌లో ఎలా ఆడతారన్నది ఆసక్తికరం. సూపర్ ఫామ్‌లో ఉన్న శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్ జోరు కొనసాగించాలని జట్టు ఆశిస్తోంది. ఇంగ్లాండ్‌తో సిరీస్‌లో పెద్దగా బ్యాటింగ్ చేసే అవకాశం రాని మిడిలార్డర్ బ్యాటర్లు కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యలకు ఈ మ్యాచ్‌లో ఛాన్స్ వస్తుందో లేదో చూడాలి. స్పిన్‌లో భారత్‌కు తిరుగులేనట్లే. జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, వాషింగ్టన్ సుందర్‌ల రూపంలో అయిగుగురు స్పిన్నర్లు అందుబాటులో ఉన్నారు. వీరిలో ముగ్గురు తుది జట్టులో ఉంటారు. జడేజా, అక్షర్, కుల్‌దీప్‌లకు అవకాశం దక్కొచ్చు. కొత్త బంతితో మహ్మద్ షమి జట్టుకు ఎలాంటి ఆరంభాన్నిస్తాడన్నది ఆసక్తికరం. పాక్‌తో పోరు ముంగిట అతను పూర్తి స్థాయిలో లయ అందుకోవడం కీలకం. షమితో కలిసి అర్ష్‌దీప్ పేస్ దాడిని ఆరంభించే అవకాశముంది. హర్షిత్ రాణా తుది జట్టులో ఉండకపోవచ్చు.బంగ్లా మెరుగ్గానే..: కాగితంపై చూస్తే బంగ్లాదేశ్ బలంగానే ఉంది. మెహిదీ హసన్ మిరాజ్, మహ్మదుల్లా, రిషాద్ హుసేన్, సౌమ్య సర్కార్ లాంటి ఆల్‌రౌండర్లు ఆ జట్టుకు పెద్ద బలం. ముఖ్యంగా మిరాజ్, మహ్మదుల్లాల మీద జట్టు ఎక్కువ ఆశలు పెట్టుకుంది.కెప్టెన్ నజ్ముల్ శాంటోతో పాటు యువ బ్యాటర్లు తంజిత్ హసన్, తౌహిద్ హృదాయ్ ఇటీవల జోరుమీదున్నారు. బౌలింగ్‌లో ముస్తాఫిజుర్ ఎంతో కీలకం. అతడికి భారత్‌పై మంచి రికార్డుంది. తస్కిన్ అహ్మద్, నహిద్ రాణా కూడా ఇటీవల మెరుగైన ప్రదర్శన చేస్తున్నారు. బంగ్లాకు మ్యాచ్ గెలవడం కష్టమే కానీ.. ఆ జట్టు నుంచి భారత్‌కు పోటీ ఉంటుందనడంలో సందేహం లేదు.

**తుది జట్లు (అంచనా)**

**భారత్:** రోహిత్ (కెప్టెన్), శుభ్‌మన్, కోహ్లి, శ్రేయస్, హార్దిక్, రాహుల్ (వికెట్ కీపర్), అక్షర్ పటేల్, జడేజా, కుల్‌దీప్, షమి, అర్ష్‌దీప్‌బీ

**బంగ్లాదేశ్:** నజ్ముల్ శాంటో (కెప్టెన్), తంజిద్, సౌమ్య సర్కార్, హృదాయ్, ముష్ఫికర్, మహ్మదుల్లా, మెహిదీ మిరాజ్, రిషాద్ హెుసేన్, తస్కిన్, ముస్తాఫిజుర్, నహిద్ రాణా.

# ఆటగాళ్లలో ఆ దూకుడేది..

## భారత్,పాక్ జట్లపై అఫ్రిదీ వ్యాఖ్యలు

**ఛాంపియన్స్ ట్రోఫీ మొదలైంది. మరికొన్ని రోజుల్లో భారత్-పాక్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్ టోర్నీకే ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. తాజాగా దాయాదుల పోరుపై మాజీ ఆటగాళ్లు షాహిద్ అఫ్రిదీ, యువరాజ్ సింగ్, ఇంజిమామ్, సిద్ధూ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓ స్పోర్ట్స్ ఛానెల్‌లో నిర్వహించిన చర్చా కార్యక్రమంలో అఫ్రిదీ మాట్లాడుతూ గతంలో భారత్-పాక్ మ్యాచ్ అంటే కనిపించే దూకుడు ఇప్పుడు లేదని.. అభిప్రాయపడ్డారు. "నేటితరం ఆటగాళ్లందరూ మెక్‌డొనాల్డ్స్, కేఎఫ్‌సీ తరంవాళ్లు" అని వ్యాఖ్యానించాడు.**

మాజీ ఆటగాడు ఇంజిమామ్ ఉల్ హక్ స్పందిస్తూ.. "అసలీ విరోధం భారత్-పాక్ మధ్యే ఎందుకు..?పోరుగునే శ్రీలంక, బంగ్లాదేశ్ ఉన్నాయి. ఇది ఎవరితో అయినా కావచ్చు. మొదట్లో రెండూ (భారత్-పాక్) ఒకే దేశం. ఇరు దేశాల మధ్య ప్రేమాభిమానాలున్నాయి. ఎంత ఎక్కువ ప్రేమిస్తామో.. అంత ఎక్కువ వైరాలు వస్తాయి" అని వ్యాఖ్యానించారు. దీనికి సంబంధించిన క్లిప్‌ను స్టార్‌స్పోర్ట్స్ ఛానెల్ ఎక్స్‌ఖాతాలో పోస్టు చేశాయి.

ఇటీవల పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తమ జట్టును ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని గెలవాలని కోరారు.

1990ల్లో ఐసీసీ టోర్నీల నుంచి భారత్-పాక్ మధ్య క్రికెట్‌లో చిరకాల వైరం కొనసాగుతోంది. 2021లో దుబాయ్‌లో జరిగిన టీ20 ప్రపంచకప్‌లో పాక్ చివరిసారిగా భారత్‌పై విజయం సాధించింది. ఆ తర్వాత జరిగిన కీలక టోర్నీల్లో మాత్రం ఓటమి పాలైంది.





# నీటిపై దూసుకెళ్లనున్న కోహ్లి జట్టు..

ముంబయి: భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి జట్టు నీటిపై దూసుకెళ్లనుంది. ప్రపంచ టైటిల్ కోసం పోటీపడనుంది. నిజమే.. కానీ అది క్రికెట్ జట్టు కాదు. బోటింగ్ జట్టు. టీమ్ బ్లూ రైజింగ్ పవర్ బోటింగ్ జట్టును కోహ్లి కొనుగోలు చేశాడు. మొట్టమొదటి ప్రపంచ ఎలక్ట్రిక్ పవర్ బోటింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఈ టీమ్ పోటీపడనుంది. కోహ్లి మాత్రమే కాదు.. టెన్నిస్ దిగ్గజం రఫెల్ నాదల్, బాస్కెట్‌బాల్ లెజెండ్ లెబ్రాన్ జేమ్స్ కూడా జట్లను సొంతం చేసుకున్నారు. క్రీడా, సంగీత, వినోద రంగాలకు చెందిన ప్రముఖులు జట్లను కొనుగోలు చేయడం విశేషం. హాలీవుడ్ నటుడు విల్ స్మిత్, డీజే స్టీవ్ అయోకి, ఎన్‌ఎఫ్‌ఎల్ దిగ్గజం టామ్ బ్రాడీ కూడా జట్లను కొనుగోలు చేసిన వారిలో ఉన్నారు. జెద్దా, మియామి, మాంటేకార్లో, దోహాలలో ఈ పోటీలు జరుగుతాయి.

# పాకిస్థాన్‌కు భంగపాటు

**పాకిస్థాన్‌కు భంగపాటు. చాలా కాలం తర్వాత ఓ ఐసీసీ ఈవెంట్‌కు ఆతిథ్యమిస్తున్న సంతోషంలో ఉన్న ఆ జట్టు.. తన పోరును పేలవంగా ఆరంభించింది. తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో చిత్తుగా ఓడిపోయింది. లేథమ్, విల్ యంగ్ అదిరే శతకాలతో కివీస్ విజయంలో కీలక పాత్ర పోషించారు.**

ఛాంపియన్స్ ట్రోఫీలో టైటిల్ వేటను న్యూజిలాండ్ ఘనంగా ఆరంభించింది. బుధవారం ఏకపక్షంగా సాగిన టోర్నీ తొలి మ్యాచ్‌లో 60 పరుగుల తేడాతో ఆతిథ్య పాకిస్థాన్‌ను మట్టికరిపించింది. లేథమ్ (118 నాటౌట్‌బీ 104 బంతుల్లో 10ఐ4, 3ఐ6), విల్ యంగ్ (107బీ 113 బంతుల్లో 12ఐ4, 1ఐ6) శతకాలు బాదడంతో మొదట కివీస్ 5 వికెట్ల నష్టానికి 320 పరుగుల భారీ స్కోరు సాధించింది. గ్లెన్ ఫిలిప్స్ (61బీ 39 బంతుల్లో 3ఐ4, 4ఐ6) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ఛేదనలో పాక్ తేలిపోయింది. ఒరూర్క్ (3/47), శాంట్నర్ (3/66), హెన్రీ (2/25) ధాటికి 47.2 ఓవర్లలో 260 పరుగులకే ఆలౌటైంది. కుష్‌దిల్ షా (69బీ 49 బంతుల్లో 10ఐ4, 1ఐ6) టాప్


లేథమ్

స్కోరర్. బాబర్ అజామ్ (64బీ 90 బంతుల్లో 6ఐ4, 1ఐ6) అర్ధశతకం సాధించినా.. వేగంగా పరుగులు చేయలేకపోయాడు.

**పాక్ తడబాటు:** ఛేదనలో పాకిస్థాన్ తేలిపోయింది. ఆ జట్టు ఆరంభం అత్యంత పేలవం. 10 ఓవర్లు ముగిసే సరికి 2 వికెట్లు కోల్పోయి కేవలం 22 పరుగులే చేసింది. షకీల్ (6), రిజ్వాన్ (3)లను ఒరూర్క్ ఔట్ చేశాడు. బాబర్ అజామ్, ఫకార్ జమాన్ (24బీ 41 బంతుల్లో 4ఐ4) నిలిచినా.. సాధికారికంగా ఆడలేకపోయారు. 21వ ఓవర్లో ఫకార్ నిష్క్రమించేటప్పటికి స్కోరు 69 మాత్రమే. ఆ తర్వాత సల్మాన్ ఆఘా (42బీ 28 బంతుల్లో 6ఐ4, 1ఐ6)తో కలిసి బాబర్ ఇన్నింగ్స్ నడిపించాడు. సల్మాన్ ధనాధన్ బ్యాటింగ్‌తో స్కోరు వేగాన్ని పెంచడానికి ప్రయత్నించాడు. కానీ అతడి ఇన్నింగ్స్ ఎంతోసేపు సాగలేదు. 31వ ఓవర్లో అతణ్ని ఔట్ చేయడం ద్వారా 58 పరుగుల నాలుగో వికెట్ భాగస్వామ్యాన్ని స్మిత్ విడదీశాడు. తర్వాతి ఓవర్లోనే తయ్యబ్ తాహిర్ (1)ను శాంట్నర్ ఔట్ చేయడంతో 128/5తో పాక్ ఓటమి బాటలో పయనించింది.

## జాతీయ పారా అథ్లెటిక్స్ ...

# దీప్తికి స్వర్ణం.. బాషాకు కాంస్యం

పర్వతగిరి: జాతీయ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ఈనాడు సీఎస్‌ఆర్ కార్యక్రమం 'లక్ష్య' క్రీడాకారులు జీవాంజి దీప్తి, కలేష్ బాషా మెరిశారు. ఈ టోర్నీలో దీప్తి స్వర్ణం, బాషా కాంస్య పతకాలు సాధించారు. మహిళల 400 మీటర్ల పరుగును 57.82 సెకన్లలో ముగించిన దీప్తి అగ్రస్థానం సొంతం చేసుకుంది. ఎఫ్40 జావెలిన్ త్రోలో బాషా (31.49 మీటర్లు) మూడో స్థానంలో నిలిచాడు.



దీప్తి

### మెడ విరిగి పవర్ లిఫ్టర్ మృతి

జైపుర్: జాతీయ జూనియర్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ యష్టికా ఆచార్య (17) ప్రమాదవశాత్తు మరణించింది. రాజస్థాన్‌లోని బికనీర్ జిల్లాలోని ఓ జిమ్‌లో సాధన చేస్తుండగా 270 కిలోల బరువులతో కూడిన లోహపు రాడ్ అదుపుతప్పి పడటంతో ఆమె మెడ విరిగిపోయింది. ప్రమాదం జరిగిన వెంటనే యష్టికాను ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. యష్టికా ట్రైనర్‌కూ స్వల్ప గాయాలైనట్లు బుధవారం పోలీసులు తెలిపారు. ఎలాంటి ఫిర్యాదు అందకపోవడంతో పోస్ట్‌మార్టం అనంతరం మృతదేహాన్ని కుంటుంబ సభ్యులకు అప్పగించినట్లు చెప్పారు.



### మిలింద్ రెగె కన్నుమూత

ముంబయి: మాజీ సెలెక్టర్, ముంబయి క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిలింద్ రెగె (76) ఇకలేరు. బుధవారం గుండె పోటుతో మరణించారు. గత ఆదివారమే 76వ పుట్టిన రోజు జరుపుకున్న మిలింద్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా.. బుధవారం ఉదయం 6 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఆయనకి భార్య, ఇద్దరు కుమారులున్నారు. 26 ఏళ్ల వయసులోనే మిలింద్‌కు గుండె పోటు వచ్చింది. అయినా క్రికెట్లోకి పునరాగమనం చేసిన ఆయన ముంబయి రంజీ ట్రోఫీ జట్టుకు కెప్టెన్ కూడా అయ్యారు. 1966-67 నుంచి 1977-78 వరకు 52 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లాడిన మిలింద్.. కుడిచేతి వాటం స్పిన్ బౌలింగ్‌తో 126 వికెట్లు తీశారు. 23.56 సగటుతో 1,532 పరుగులు సాధించారు.

### జర్మనీపై భారత్ గెలుపు

భువనేశ్వర్: ఎఫ్ఐహెచ్ ప్రొ హాకీ లీగ్‌లో ప్రపంచ ఛాంపియన్ జర్మనీపై భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఆ జట్టుతో తొలి మ్యాచ్‌లో ఓడిన హర్మన్‌ప్రీత్ సింగ్ బృందం బుధవారం 1-0తో విజయాన్ని అందుకుంది. మ్యాచ్ ఆరంభమైన కొద్దిసేపటికే గుర్జంత్ సింగ్ (4వ నిమిషం) ఫీల్డ్ గోల్‌తో భారత్‌ను ఆధిక్యంలో నిలిపాడు.